


క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 08-04-2026

# ఏసీబీకి పట్టుబడ్డ అసోసియేట్ డీన్ గోవర్ధన్

**ఎల్బీనగర్ ఇంట్లో కొనసాగుతున్న సోదాలు**

**సీడ్స్‌లైసెన్స్‌కు రూ. 1.25 లక్షల డిమాండ్**

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 7: ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ అగ్రి కళాశాలలో మంగళవారం సాయంత్రం అసోషియేట్ డీన్ గోవర్ధన్ రూ.లక్ష నగదుతో పట్టుబడ్డట్లు హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ తెలిపారు. గత ఏడాది ఓ సీడ్ కంపెనీ పర్మిషన్‌కు గోవర్ధన్‌ను సంప్రదించగా 1.25లక్షలు డిమాండ్ చేశారు. అడ్వాన్స్‌గా రూ.25వేలు, అనంతరం రూ.లక్ష ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది.తెలంగాణ పర్యాటకం సీడ్స్ కంపెనీకి పర్మిషన్ వచ్చింది, మిగతా డబ్బులు ఇవ్వాలని పదేపదే ఫోన్‌లో వేధించడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. రూ.లక్ష నగదుతో కళాశాలలోని తన చాంబర్‌లో తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. గోవర్ధన్ కుటుంబసభ్యుల పేర ఓ కంపెనీ ఉందని, అలా తమకు పరిచయాలున్నాయని బాధిత సభ్యులతో నమ్మబలికారు.

# జల్సాల కోసం చోరీల బాట

## నగదు, నగలతో ఉడాయించిన పాత నేరస్తుడి అరెస్ట్

హిమాయత్‌నగర్,ఏప్రిల్7: జల్సాలకు అలవాటు పడి ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని అరెస్ట్ చేసిన ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం నారాయణగూడలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్, డీఐ అభిలాష్, అడ్మిన్ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, డీఎస్సై నాగరాజు కేసు వివరాలను వెల్లడించారు. వెస్ట్ బెంగాల్ కోల్‌కతాకు చెందిన హాఫీజుల్ షేక్ (37) చీరలకు డిజైనింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

02




# దటీజ్ కోమటిరెడ్డి!

## నల్గొండ ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చిన వెంకటరెడ్డి

## కుమారుడి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో సమూల మార్పులు

## కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా.. అడ్మిషన్లకు విపరీతమైన గిరాకీ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**



తెలంగాణలో సీనియర్ మోస్ట్ లీడర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలోనే మంత్రి అయ్యారు. తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో కూడా కీలక మంత్రిత్వ శాఖను దక్కించుకున్నారు. అయితే ఆయనకు పుత్ర శోకం ఎదురైంది. ఆయన కుమారుడు ప్రతీక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అప్పటినుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి షాక్ తోనే గడుపుతున్నారు. అయితే తన కుమారుడు సంస్మరణార్థం ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్నారు. కోట్లాది రూపాయలతో అక్కడ వసతులు కల్పించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అక్కడ వసతులు ఉన్నాయి. ఉత్తమ విద్యా బోధన కూడా అందుతోంది అక్కడ చేర్పించేందుకు తల్లిదండ్రులు కూడా క్యూ కడుతున్నారు.

02






## సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో..

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తూ వచ్చారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ శాసనసభ నియోజకవర్గం నుంచి తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2004, 2009,2014 ఎన్నికల్లో సైతం విజయం సాధించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి రేవంత్ సర్కార్లో మంత్రి అయ్యారు కోమటిరెడ్డి. అయితే తన కుమారుడు ప్రణీత్ రెడ్డి అకాల మరణంతో పూర్తిగా విషాదంలోకి వెళ్లిపోయారు. అయితే కుమారుడి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చుతున్నారు. ఈ విషయంలో నల్గొండ ప్రజలు కోమటిరెడ్డి పట్ల అభిమానంతో ఉన్నారు.



# దటేజ్ కోమటిరెడ్డి!








**కొన్నేళ్ల కిందట కుమారుడు మృతి..**

కొన్నేళ్ల కిందట కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు ప్రతీక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పుత్ర శోకంతో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పలుమార్లు బహిరంగసభల్లోనే రోధించిన సందర్భాలు ఉన్నాయి. అందుకే తన కుమారుడు పేరుతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. నల్గొండ లోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను రూ. 8 కోట్లతో ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దారు. డిజిటల్ తరగతి గదులు, ఏసీ క్లాస్ రూములు.. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులతో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలను తీర్చిదిద్దారు. మొత్తం 36 ఏసీ స్మార్ట్ క్లాస్ రూమ్ లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్యా బోధన, డిజిటల్ ల్యాబ్ లు, ఇంగ్లీష్ తోపాటు ఉర్దూ విద్యాబోధన, క్రీడా సౌకర్యాలు సమకూర్చారు. కేవలం ఈ ఒక్క పాఠశాల కాదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.10 కోట్లతో అత్యాధునిక వసతులు మెరుగుపరిచారు దీంతో ఆ ప్రభుత్వ పాఠశాల తో పాటు కాలేజీలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. అక్కడ అడ్మిషన్లకు విపరీతమైన గిరాకీ.

# వేర్వేరు పద్ధతుల్లో డ్రగ్స్ అమ్మకాలు

డ్రగ్స్ అమ్మే క్రమంలో తాము ఎక్కడా దొరకకుండా వేరే వాళ్ల ఫోన్లను ఉపయోగించడమో లేక అసలు ఫోన్లే లేకుండా వేర్వేరు పద్ధతుల్లో డ్రగ్స్ అమ్మడమో చేస్తున్న వారిని చాకచక్యంగా హెచ్‌న్యూ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్‌న్యూ డీసీపీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ డ్రగ్స్ రాకెట్ వివరాలు వెల్లడించారు. ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్షయ్ ఏ పటేల్ డ్రగ్ పెడ్లర్ కాగా ఆదిత్య వర్ధన్ సబ్‌ఫెడ్లర్.. వీరిదగ్గర నుంచి రూ.39లక్షల విలువ చేసే ఎక్స్‌టసీ పిల్స్ 363 గ్రాములు, ఓజీ 41 గ్రాములు, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ 4 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.తెలంగాణ పర్యాటకం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అంతర్‌రాష్ట్ర పెడ్లర్ సింహాచలం అనే పాతనేరస్తుడితో పాటు వేణు అనే సబ్‌పెడ్లర్‌ను అరెస్ట్ చేసి వారి వద్ద రూ.12.75లక్షల విలువ చేసే హాష్‌ఆయిల్, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలానగర్‌కు చెందిన సాయినిఖిల్ దగ్గర 115గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. వీరంతా దాదాపు ఫోన్లు వాడకుండా తమకున్న పరిచయాలతో పాటు వేరే ఫోన్లు లేదా సోషల్‌మీడియా ద్వారా డ్రగ్స్ అమ్మకాలు సాగించేవారని డీసీపీ తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన సింహాచలం ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లో అక్రమ కార్యలాపాలకు పాల్పడుతూ సబ్‌పెడ్లర్ల ద్వారా హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేసే నెట్‌వర్క్‌ను నిర్మించాడని గైక్వాడ్ పేర్కొన్నారు. కూకట్‌పల్లికి చెందిన వేణు అనే వ్యక్తి గతంలో ఒక కేసులో అరస్టై జైలుకు వెళ్లినప్పుడు అక్కడ అతనికి సింహాచలంతో పరిచయమేర్పడి బయటకు రాగానే హాష్ ఆయల్ కొనుగోలు చేసి కస్టమర్లకు విక్రయించడం మొదలుపెట్టాడు. అక్షయ్‌పటేల్ డ్రగ్స్‌కు బానిసై ఆ తర్వాత కొరియర్ సర్వీసెస్, ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా డ్రగ్స్ తెప్పించి పూర్తిస్థాయి పెడ్లర్‌గా మారాడని, ఆదిత్యవర్ధణ్ చదువుకునే సమయంలో డ్రగ్స్‌కు బానిసవడంతో అతనిని పునరావాస కేంద్రానికి పంపినా మారలేదని అక్షయ్ నెట్‌వర్క్‌లో సబ్‌పెడ్లర్‌గాచేరి కమిషన్ కోసం డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని డీసీపీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ చెప్పారు. ఈ నేరగాళ్లను అరెస్ట్ చేయడంలో హెచ్‌న్యూ ఇన్‌స్పెక్టర్‌లు వెంకట్, బాలస్వామి, ఎస్సైలు వెంకటరాములు, మనోజ్‌కుమార్, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఆడిబట్ల ఎస్సై సైదయ్య తదితరులు ప్రతిభ కనబరిచారని గైక్వాడ్ తెలిపారు.

# జల్సాల కోసం చోరీల బాట

జల్సాల కోసం చోరీల బాట జల్సాలకు అలవాటు పడి ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని అరెస్ట్ చేసిన ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గత కొంతకాలం నుంచి అతను జల్సాలకు అలవాటు పడటంతో వచ్చిన డబ్బులు సరిపోవడం లేదు. దీంతో దొంగతనాలు చేయాలని ప్లాన్ వేశాడు. ఈ క్రమంలో డబ్బులు అవసరం ఉన్నప్పుడు కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వచ్చి పగటి పూట తాళాలు వేసిన ఇండ్లను రెక్కీ చేసి దొంగతనాలకు పాల్పడేవాడు. దొంగిలించిన సొత్తును విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుంటాడు. ఢిల్లీ, కోల్‌కత్తా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పలు నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చిన అతని వక్ర బుద్దిని మార్చుకోకుండా దొంగతనాలు చేస్తూనే ఉన్నాడు.తెలంగాణ పర్యాటకం ఇటీవల హిమాయత్ నగర్ వీధి నెం.15లో నివాసం ఉండే మహవీన్ ఫాతిమా ఇంట్లో నుంచి 37 గ్రాముల బంగారం, రూ.1.65లక్షలు, అదే ప్రాంతంలోని వీధి నెం.10లోని యోగేంద్ర ఇంట్లో నుండి 5 గ్రాముల బంగారం, రూ.35వేల నగదును దొంగిలించి పారిపోయాడు. బాధితులు వేర్వేరుగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని, సమీపంలోని సీసీ పుటేజీలను పరిశీలించి పాత నేరస్తుడు హాఫీజుల్ షేక్ చోరీకి పాల్పడినట్లు గుర్తించి గాలింపు చేపట్టారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో హాఫీజుల్ షేక్ కన్పించడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. ఇదే తరహాలో నారాయణగూడలో రెండు, కూకట్‌పల్లిలో మూడు, సనత్‌నగర్ పీఎస్ పరిధిలో ఒకటి, మొత్తం ఆరు చోరీలకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు. అరెస్ట్ చేసిన హాఫీజుల్ షేక్‌ను రిమాండ్‌కు తరలించారు. డీఎస్సై నాగరాజు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ నేరగాళ్లకు పోలీసుల షాక్

**మార్చి నెలలో రూ.1.59కోట్ల రికవరీ**

**13 ప్రధాన కేసుల్లో 20 మంది అరెస్ట్**

సాంకేతికతను అడ్డంపెట్టుకుని అమాయకులను దోచుకుంటున్న సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు దాడులు చేశారు. ప్రత్యేక ఆపరేషన్లలో దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి 13 ప్రధాన కేసుల్లో 20 మంది నిందితులను కటకటాల వెనక్కు నెట్టారు. సిటీ అడిషనల్ పోలీసు కమిషనర్ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం మార్చి నెలలో బాధితులకు సుమారు రూ.1,59,69,564 మొత్తాన్ని రీఫండ్ చేయించామని చెప్పారు. హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన ఈ అంతర్ రాష్ట్ర ఆపరేషన్‌లో తెలంగాణ నుంచి 15 మంది, కేరళ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్, గోవా, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.6.5లక్షల నగదు, 14మొబైల్ ఫోన్స్, 4ల్యాప్‌టాప్‌లు, చెక్‌బుక్కులు, షెల్ కంపెనీలకు చెందిన స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితులు ప్రధానంగా పెట్టుబడులు, గేమింగ్, మ్యాట్రిమోనీ, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.తెలంగాణ పర్యాటకం మార్చి నెలలో నమోదైన కేసుల్లో ఒక గేమింగ్ మోసం పోలీసులను సైతం విస్మయానికి గురి చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటనతో ఆకర్షితురాలైన బాధితురాలు అధిక లాభాల ఆశతో ఏకంగా రూ.26.07కోట్లు నష్టపోయింది. ఈ కేసులో హైదరాబాద్, మేడ్చల్, కేరళ, గోవాకు చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మార్చిలో బాధితులు రూ.4.40కోట్లు కోల్పోగా బ్యాంకింగ్ రంగంతో సమన్వయం చేసుకుని రూ.1.59కోట్లకు పైగా మొత్తాన్ని వెనక్కు రప్పించారు. డెబిట్ కార్డ్ ఫ్రాడ్, కస్టమర్‌కేర్ ఫ్రాడ్ కేసుల్లో బాధితులు పోగొట్టుకున్న మొత్తాన్ని 100శాతం తిరిగి ఇప్పించామని అడిషనల్ సీపీ తెలిపారు.



# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించేలా కృషి చేయండి

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి డబ్ల్యూజేఐ వినతి
- ఖచ్చితంగా కేంద్రంతో మాట్లాడి పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** కరోనా సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీలను (రైల్వే కన్సెషన్) పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన జర్నలిస్టుల రైల్వే పాసుల సమస్య తన దృష్టిలో వుందన్నారు. ఖచ్చితంగా సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు కేంద్రం రైల్వే ప్రయాణ రాయితీ పాసులను పునరుద్ధరించక పోవడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చక్కబడి, రైల్వే సేవలు పూర్తి స్థాయిలో పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను మాత్రం ఇంకా పునరుద్ధరించ లేదని ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తెచ్చారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా గతంలో రాయితీలను పునరుద్ధరించాలని సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ మరియు జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఆర్థిక భరోసానిచ్చేదని, పాసులు నిలిపి వేయడం వల్ల జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపారు.

# ఆగిన మగ్గాలు, దిక్కుతోచని స్థితిలో నేతన్న కుటుంబాలు

- ఆర్డర్ రద్దుతో నేతన్నల్లో తీవ్ర నిరాశ


ప్రభుత్వం కల్పించే జీవనోపాధి మీదనే బ్రతుకీడుస్తున్న నేతన్నల వారి నోటికాడి బువ్వ లాగేసుకున్నట్టుగా విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ ఆర్డర్లు రద్దు చేయడంతో నేతన్నల బతుకులు అగమ్య గోచరంగా మారాయి. దీంతో దినదిన గండంగా నూరేళ్ళ ఆయుష్షుగా నేతన్నలు బతికీడుస్తున్నారు. పనులు లేక పస్తులు ఉండాల్సిన దుస్థితి. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు అందించే యూనిఫామ్ (ఏకరూప దుస్తుల) తయారీ ఆర్డర్లు చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం రద్దు చేయడంతో కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత 40 ఏళ్ల నుండి ప్రభుత్వం ఏకరూప వస్త్ర తయారీ ఆర్డరు అప్పటి ఆప్కో ప్రస్తుత టెస్కోకు అప్పగిస్తూ వస్తుంది. ఆ వస్త్రాలను ఉత్పత్తి చేయించి టెస్కో ప్రభుత్వానికి సరఫరా చేసేది. అయితే ఈ ఏడాది విద్యాశాఖ తయారీ ఆర్డర్ను రద్దు చేయడంతో చేనేత కుటుంబాలలో తీవ్ర ఆందోళన మొదలైంది. రాష్ట్రంలోని చేనేత సొసైటీలకు విద్యాశాఖ, గురుకులాల నుంచి వచ్చిన రూ.250 కోట్ల విలువైన ఆర్డర్లను ప్రభుత్వం రద్దు చేసింది. అయితే పీఎంయూ ద్వారా మళ్లీ ఓపెన్ టెండర్లను ఆహ్వానించింది. అయితే మగ్గాలపై వస్త్రం సగం తయారై ఉండగానే ఆర్డర్లు వద్దంటున్నారని కార్మికులు ఆసాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని ప్రస్తుత సొసైటీల వద్ద వస్త్ర నిల్వలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే తయారైన వస్త్రాన్ని ఏమి చేయాలి. చేసిన అప్పుల్ని ఎలా తీర్చాలి అనే తీవ్ర బాధలో సొసైటీల ప్రతినిధులు నేతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్ నగర్, సిద్దిపేట తదితర ప్రాంతాల్లో ఎక్కువగా చేనేత కార్మికులు ఉన్నారు. అనేక ఇబ్బందులతో ఇప్పటికే వందలాది సొసైటీలు మూతపడ్డాయి. అయితే లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పించే ఈ ఆర్డరు రద్దు చేస్తే ఎలా చేనేత కార్మికులు బ్రతికేది అని చేనేత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులను కలిసి తమకు న్యాయం చేయాలని సొసైటీల ప్రతినిధులు వేడుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత సహకార సంఘాల ద్వారా ఏకరూప దుస్తుల తయారీకి వస్త్రం ఉత్పత్తి చేసేవారు. ఇలా ప్రతి ఏటా చేనేత కార్మికులకు ఉపాధి పొందేవారు. ఇలా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలమందికి ఉపాధి లభించేది. ఈసారి ఉత్పత్తి ఆర్డర్ రద్దు చేయడంతో వారి బ్రతుకు గడవడం అగమ్య గోచరంగా మారింది. సంక్షేమ వసతి గృహాల్లో కూడా విద్యార్థులకు టవల్స్ దుప్పట్లు వంటివి చేనేత సంఘాల ద్వారా ఉత్పత్తి చేసేవారు. ఇప్పుడు ఆర్డర్ రద్దు కావడంతో నేతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యాసకర్త రాంపెల్లి లింగమూర్తి
రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి
సెల్ : 9440377435

ఆర్డర్లు రద్దు చేయడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా నేత కార్మికులు రోడ్డున పడే దుస్థితి నెలకొన్నది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే టెండర్లు రద్దుచేసి గతంలో లాగానే టెస్కో ద్వారా కొనుగోలు చేయాలి : కమలాకర్
చేనేత కార్మికుడు, కొత్తవాడ -వరంగల్

ఒకవేళ ఈ ఆర్డర్లను రద్దు చేస్తే మేము పూర్తిగా ఉపాధి కోల్పోతాం. మా కుటుంబాన్ని పోషించుకోవడం చాలా కష్టం అవుతుంది. పనిచేసే తప్ప మా కడుపు నిండదు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నేత కార్మికులను ఆదుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. : తాటి సంపత్
చేనేత కార్మికుడు కొత్తవాడ - వరంగల్

పనిని చేనేత సహకార సంఘాలకు ఇచ్చి మమ్మల్ని మా కుటుంబాల్ని కాపాడాలి. చేనేత కార్మికులు రోడ్డున పడే పరిస్థితి. : పూర్ణ చందర్, చేనేత కార్మికుడు కొత్తవాడ - వరంగల్







# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

- మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 07,(క్రైమ్ మిర్రర్):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు చిమిర్యల గ్రామానికి చెందిన దౌల శివకుమార్ కి 28,000 రూపాయలు,గోగుల ధనలక్ష్మి 32,000,చిన్ని జయమ్మ కి 52,000,కొండూరు ఎల్లయ్య కి 60,000 రూపాయలు,ఆరుట్ల కేతమ్మ 38,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని దిలీప్,దౌల నవీన్ కుమార్,ఆరుట్ల కృష్ణ,కేశాని నరేందర్,దండుగుల శ్రీనివాస్,పల్లపు వెంకటేష్,కొండూరు నవీన్ పాల్గొన్నారు.

# పల్లెపహాడులో బడిబాట ఉచిత ఎన్సీడీ స్క్రీనింగ్ క్యాంప్

- కార్యక్రమాలను ప్రారంభించిన సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో మంగళవారం రోజున ఉచిత ఎన్సీడీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 2026 27 విద్యా సంవత్సరానికిగాను బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ ధనలక్ష్మి,సర్పంచ్ సంకరి మంజుల పరుశురాములు,ఉప సర్పంచ్ బత్తిని నరేష్,పాఠశాల చైర్మన్ పోకలో ఉమాదేవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

### బిఆర్ఎస్ పార్టీ కొరటికల్ గ్రామ శాఖ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య అనారోగ్య కారణంగా మరణించారు.వారి కుటుంబాన్ని మాజీ సర్పంచులు కోల సత్తయ్య గౌడ్ కొడిమాల యాదగిరి గౌడ్ లు పరామర్శించి వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున 5000వే రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్,ఎల్ ఎస్ ఫౌండేషన్ చైర్మన్ లగ్గాల పురుషోత్తం గౌడ్, వార్డు సభ్యులు చిన్నం యాదగిరి, చుంచు నాగరాజు, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు వీరస్వామి గౌడ్,నాగుల ఏడుకొండల రావు,పాల సంఘం మాజీ చైర్మన్ చుంచు మల్లయ్య , ఎలిమినేటి గోపాల్, లగ్గాల నరహరి, ఎలిమినేటి నరేష్, కట్టేకోల యాదగిరి, బెజ్జరబోయిన ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అప్రమత్తంగా ఉండండి

### ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జె. రాజసుధ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జె రాజసుధ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని కూసుమంచి రోడ్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ అండ్ హైజిన్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వరల్డ్ హెల్త్ డే 2026 వ సంవత్సరం థీమ్ ఐన "టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్" గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కోసం క్రీడలు ఆడాలన్నారు. ఈ దశలోనే విద్యార్థులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ ఎస్ రమేష్, హెల్త్ అండ్ హైజీన్ సమన్వయకర్త డాక్టర్ జి శ్రీనివాస్ కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రాజకీయ ఆశీర్వాదంతోనే అవినీతి

### సస్పెండ్ అయిన అధికారులు నోరు విప్పాలి
### అవినీతినిపై భారతీయ జనతా పార్టీ రాజీ లేని పోరాటం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన 150 కోట్ల భారీ అవినీతి కుంభకోణం రాష్ట్రాన్ని కుదిపేస్తోందని బీజేపీ నేతలు మండిపడ్డారు. డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది అధికారులు సస్పెండ్ కావడం ఈ అవినీతి ఎంత విస్తృతంగా జరిగిందో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ అవినీతి కేవలం అధికారుల పని కాదని, దీని వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన పెద్దల రాజకీయ ఆశీర్వాదం ఉందని, అసలు నేరస్థులు బయటపడాలని డిమాండ్ చేశారు. బీజేపీ కార్పొరేటర్లు ఈ అవినీతిలో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ దోషులు బయటపడతారనే భయంతో బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా బడంగ్‌పేట్ నగర పంచాయతీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ దాకా అవినీతి నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని, ఈ దోపిడీపై మొదటి నుంచి బీజేపీనే పోరాటం చేస్తోందని, ఇకపై ఈ పోరాటం మరింత తీవ్రంగా ఉంటుందని, అవినీతి చేసిన ఒక్క నాయకుడినైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ సర్కిల్‌లో కాంట్రాక్టర్లు పని చేయకుండానే టెండర్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని, బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాత బాత్రూంలకు పైపై మరమ్మతులు చేసి రూ.40 లక్షలు మింగేశారని, ఈ అవినీతి బాగోతం బయటపడటానికి బీజేపీ ఇచ్చిన ఫిర్యాదులే కారణం, లేదంటే ఈ దోపిడీ ఇంకా కొనసాగుతూనే ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఈ కేసును సిట్ లేదా సిబిఐతో విచారణ చేయాలి, సంబంధిత రాజకీయ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ప్రజల డబ్బు పూర్తిగా రికవరీ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, క్లస్టర్ 2 అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మీర్పేట్ క్లస్టర్ వన్ అధ్యక్షులు బిక్షపతి చారి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, రవి నాయక్, ఐలేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, నిమ్మల రవికాంత్, లోకం ముదిరాజ్, సందీప్, రవి నాయక్, రవీందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శురకర్ణ రెడ్డి, మంత్రి కృష్ణ, మారుతి రెడ్డి, పోరెడ్డి నితిన్, బంగారు రాహుల్, భరత్, మంత్రి శ్రీధర్, రామాచారి, యాదిరెడ్డి, అరవింద్, మల్లేష్, ఆంజనేయులు, కిరణ్ రాజ్, పాశం శివ, బడంగ్పేట్ సర్కిల్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 11న రామన్నపేట లో నిర్వహిస్తున్న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశంను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల జయప్రదం కొసం ఈ నెల 11న రామన్నపేటలోని సంఘం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆహ్వాన సంఘం సన్నాక సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు, ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు మే 18,19 తేదీల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనేక కూలీ, భూమి పోరాటాలకు కేంద్రంగా ఉన్నదని తెలిపారు. కవులకు , కళాకారులకు, జానపద కళారూపాలకు నిలయంగా ఉన్నదని తెలిపారు.1936లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం భూమిలేని పేదల కోసం ప్రభుత్వ




భూములు పంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించి పెద్ద ఎత్తున పేదలకు భూములను పంచిందని అన్నారు. కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించి కూలీ రేట్లు పెంచి కూలీల పక్షాన నిలబడిందన అన్నారు. జీతగాల్ల, పాలేర్ల పక్షాన కూడా నిరంతరం పోరాడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా వలసలను నివారించాలని, అందరికీ పని కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలను, పోరాటాలను, ఉద్యమాలు నిర్వహించి 2005 లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. పోరాటల చరిత్ర కలిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే అసలైన అభివృద్ధి

### డాక్టర్ చినుకని శివప్రసాద్

**చౌటుప్పల్, ఏప్రిల్ 7, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంను ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే అసలైన అభివృద్ధి అని తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన



మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యంపై బడ్జెట్ పెంపు చేసి, వైద్యంని అందుబాటులోకి తీసుకరావడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుచవచ్చాన్నారు. ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ద్వితీయ, తృతీయ వ్యవస్థలపై భారం తగ్గుతుంది అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలల్లో ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్య పెంచడంతో ప్రజలపై ఆరోగ్య భారం తగ్గి ఆర్థికంగా మెరుగుపడుతారని తెలిపారు.ప్రభుత్వం వైద్యవ్యవస్థపై ప్రత్యేక దృష్టి చూపి ఆరోగ్య తెలంగాణగా నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ వినోద్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని, మజ్జిగ పంపిణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ మేనేజర్ వినోద్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు చలివేంద్రంతోపాటు మజ్జిగ పంపిణీ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, కార్యదర్శి గెల్ల వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, చలివేంద్రం క్యాంప్ చైర్మన్ బండారుపల్లి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, వల్లంచెట్ల భాస్కరరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఏటుకూరి వెంకట రామారావు, ఎలమద్ది లెనిన్, ఈసీ సభ్యులు చావా గణపతరావు, కోడూరి వెంకటాచారి, తెల్లగుర్ల లింగస్వామి, చిట్ల భాస్కర్ రెడ్డి, షేక్ ఖాసీం సాహెబ్, కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ఆరోగ్య శిబిరం అభినందనీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్,ఏప్రిల్ 07, క్రైమ్ మిర్రర్ :** నేటి బాలలే రేపటి పౌరులని, అలాంటి విద్యార్థుల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలోని చందన స్కూల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా దంత పరీక్ష చికిత్స శిబిరంను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవ్వారు రామేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. దంత వైద్యుడు డా.పాశం శివకుమార్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుర చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం అని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలు ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేయాలని కోరారు.మంచి ఆరోగ్య అలవాట్లు పిల్లలకు నేర్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాక చిరంజీవి, విశ్రాంత అధ్యాపకుడు నాగభూషణం, రిటైర్డ్ సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, పూర్వ మండల ప్రాదేశిక నియోజకవర్గం శంకర్, స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్,అధ్యాపక బృందం కే స్వప్న పద్మ అర్చన,గీత, జగదీశ్వరి,స్వప్న,లావణ్య, దీప, తేజ, ఉష, సంధ్యారాణి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 25న మేడ్చల్ లో సామాజిక తెలంగాణ ధ్యేయంగా కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావ సభ కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 2008 లో ప్రారంభమైన తెలంగాణ జాగృతి సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంస్థ యొక్క లక్ష్యాలు నిర్దేశించుకుని గత 18 సంవత్సరాలుగా శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో సమర్థవంతంగా నిర్వహించబడుతుంది . తెలంగాణ సాధన సమయంలోను తెలంగాణ జాగృతి యొక్క పోరాటం ఉద్యమంలో తెలంగాణ జాగృతి పాత్ర అనిర్వచనీయం నీళ్లు నిధులు నియామకాలు ప్రతిపాదికన సాధించుకున్న తెలంగాణ గత పది సంవత్సరాల్లో అనుకున్న మేర లక్ష్యాలను అందుకోవటంలో వెనకబడ్డదని భావించి సామాజిక తెలంగాణ ధ్యేయంగా శ్రీమతి కలవకుంట్ల కవిత ఒక కొత్త రాజకీయ పార్టీకి శ్రీకారం చుట్టారు ఈనెల 25వ తారీకు అందుకు ముహూర్తాన్ని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా ప్రతి నియోజకవర్గం ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి అన్ని వర్గాల ప్రజలను మేధావులను విద్యావంతులను విద్యార్థులను యువతను మహిళలను అందరినీ పార్టీ ఆవిర్భావ సభకి తెలంగాణ జాగృతి పక్షాన ఇదే మా ఆహ్వానం. ఈ కార్యక్రమంలో




భాగంగా ఈరోజు ఖమ్మం ప్రెస్ క్లబ్లో జరిగినటువంటి సమావేశంలో ఈనెల 25న హైదరాబాద్ మేడ్చల్ అధ్వయ కన్వెన్షన్ లో జరిగేటువంటి కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావ బ్రోచర్ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్ ధరావత్ గణేష్ నాయక్ భూక్య లక్ష్మణ్ నాయక్ గుగులోత్ నవిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

**కాంగ్రెస్ మండల మీడియా కన్వీనర్-శ్రీరాముల రవి**

**సంస్థాన్ నారాయణపూరశీ, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల వావిళ్లపల్లి గ్రామానికి చెందిన జక్కర్తి యాదమ్మ కి రూ.44,000/-వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయం వల్ల ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ఇలాంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని, ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందని అన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.



## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ**

**మానవహారం నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని చెరువుమాదారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా చెరువుమాదారం గ్రామంలో ప్రజా ఆరోగ్యము, పరిశుభ్రత, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, బీపీ వంటి అనేక ఆరోగ్య సమస్యలపై ర్యాలీ నిర్వహించి, మానవహారాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని కేవలం వ్యాధులు లేకపోవడమే ఆరోగ్యం కాదన్నారు. శారీరక, మానసిక, సామాజికంగా పరిపూర్ణ స్థితిలో ఉండటమే అసలైన ఆరోగ్యమని తెలిపారు. 70 శాతం ఆరోగ్య సమస్యలను సరైన ఆహార నియమాలు, యోగ లేదా వ్యాయామము వంటి పద్ధతులు ద్వారా నియంత్రించుకోవచ్చునని తెలిపారు. పెరిగిన సాంకేతిక ప్రగతి ద్వారా ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం అని పిలుపునిస్తూ తరచుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చని అన్నారు. చిన్నపిల్లలు, యువత జంక్ ఫుడ్, సిగరెటు, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు, బెట్టింగ్ వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా దూరంగా ఉండటం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని చెప్పారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి తరపున జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులను పొందిన డాక్టర్ సన, హెచ్ఈఓ వీరన్న లను వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సన, సిహెచ్ఓ శాంతిరాణి, హెచ్ఈఓ చంద్రశేఖర్, హెడ్ నర్సింగ్ అధికారి మార్తమ్మ, సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, విజయ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ తుఫానుతో దెబ్బతిన్న సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం.



**భద్రాచలం ఏప్రిల్ 07 :** చెన్నపురం జేటీఎఫ్ వద్ద ఉన్న సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం సోమవారం కురిసిన భారీ వర్షానికి తీవ్రంగా దెబ్బతిన్నది. దీనివల్ల శిబిర మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. బలమైన గాలులు మరియు తీవ్రమైన తుఫాను పరిస్థితుల కారణంగా, సైనికుల కోసం ఉద్దేశించిన రేకుల పైకప్పు బ్యారక్‌లు పూర్తిగా దెబ్బతిని, అనేక చోట్ల కూలిపోయాయి. ఈ తుఫాను శిబిరంలోని విద్యుత్ పరికరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, కూలర్లు మరియు ఇతర ముఖ్యమైన పరికరాలకు కూడా గణనీయమైన నష్టాన్ని కలిగించింది. సైనికుల భద్రతను నిర్ధారించడానికి మరియు అవసరమైన సేవలను పునరుద్ధరించడానికి యూనిట్ తక్షణ చర్యలు తీసుకుంది. నష్ట అంచనా కొనసాగుతోంది మరియు దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మత్తు మరియు పునరుద్ధరణ కోసం అవసరమైన చర్యలు ప్రారంభించబడుతున్నాయని అధికారులు తెలిపారు.

## ఎండిపోయిన వరి పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి

- సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం



**భువనగిరి, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఎండిపోయిన వరి పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో దాదాపుగా 30 ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది అని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బొల్లేపల్లి నర్సమ్మ, ఉస్కె సునంద, సర్పంగా ఐలయ్య, గూనుగుంట్ల బాలనర్సింహ, ఇంకా రైతుల పొలాలు ఎండిపోతున్నాయని దానితో పాటుగా కొంత మంది రైతులు చేతికి వచ్చిన వారిని ఖరాబు చేసుకోకుండా ట్యాంకర్లతో నీళ్ళని పెడుతున్నారని, రెండు మూడు రోజుల విదంగా వరుస తడులు పెట్టుకొని వరి పంటను కాపాడుకుంటున్నారని వారు అన్నారు. వ్యవసాయం మీదనే ఆధారపడే రైతుల పంటలు ఎండిపోవడం వలన రైతులు పూర్తిగా నష్ట పోయారని, దాదాపుగా ఎకరానికి 25000 ఖర్చు చేసారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే వ్యవసాయ అధికారులు ఎండిపోయిన పొలాలను పరిశీలించి రైతుల వివరాలు సేకరించాలని అధికారులను కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చే విషయంలో వెనకడుగు వేయకుండా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు..



# దళితుల రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం...!

- ఎస్సీ హోదా రద్దు తీర్పును పునఃపరిశీలించాలి
- వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్
- వరంగల్ డీహెచ్‌పీఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి






**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** దళితుల రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ విమర్శించారు. ఈ నెల 17, 18 తేదీల్లో వరంగల్ నగరంలో జరగనున్న డీహెచ్‌పీఎస్ రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద, అలాగే పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డీహెచ్‌పీఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంలో దళితులకు దేశవ్యాప్తంగా రక్షణ కరువైందని, దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు దళితులకు సంబంధించిన రాజ్యాంగ చట్టాలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని, రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతున్నాయని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా నేటికీ దళితుల తలరాతలు మారలేదని, దాడులు ఆగట్లేదని అన్నారు. సమాజంలో ఇంకా అనేక గ్రామాల్లో అంటరానితనం, కుల వివక్ష కొనసాగుతూనే ఉన్నాయన్నారు. దళితులను గుడులు, చర్చిల్లోకి వెళ్లనివ్వకుండా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీర్పును పునఃపరిశీలించకపోతే ఉద్యమాలు తప్పవు.క్రిస్టియన్‌గా మారితే ఎస్సీ హోదా, రిజర్వేషన్లు రద్దవుతాయన్న సుప్రీంకోర్టు తీర్పు పట్ల ఎస్సీలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని భూమేశ్వర్ పేర్కొన్నారు. ప్రభుత్వాలు, గౌరవ న్యాయస్థానాలు ఈ తీర్పును వెంటనే పునఃపరిశీలించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు, పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఎస్సీ సబ్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసమే వరంగల్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఏప్రిల్ 17న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి దళితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రెండు కార్యక్రమాల్లో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మునుగురి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ ప్రవీణ్, మండల కన్వీనర్ బొమ్మెన పురుషోత్తం, నాయకులు మెడపట్ల రాజయ్య, దొండ సంతు, ఎలగందుల చంద్రయ్య, ఎలగందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

- ప్రతీ ఒక్కరికి ఆరోగ్యంపై అవగాహన అవసరం
- అవగాహనతోనే ఆరోగ్యం...డాక్టర్ సౌమ్య




**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాలకీడు మండల పరిధిలోని ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాలకీడు మండల సబ్ సెంటర్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావుని మంగళవారం రోజు మధ్యాహ్నం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదాన్నీ అందించడం జరిగింది . ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా అదనపు కలెక్టర్ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరనైనది అని మున్సిపల్ చైర్పర్సన్ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

# పంట మార్పిడే సాగుకు భరోసా - రైతుకు భవిష్యత్తు



ఏకపంటతో నేల నిస్సారం రైతుకు పెట్టుబడుల భారం

హైదరాబాద్, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్): తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయం నేడు ఒక సవాళ్ల దశలో ఉంది. దిగుబడులు పెరుగుతున్నా రైతుకు లాభం అందని పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి , ఏళ్ల తరబడి ఒకే పంట సాగు చేయడం. పక్క రైతును చూసో, లేదా మంచి దిగుబడులు వస్తున్నాయనో ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి వరుసగా సాగు చేయడం తాత్కాలిక ప్రయోజనం కలగొచ్చేమో కానీ దీర్ఘకాలిక నష్టాలు మాత్రం ఉంటాయి దీని వల్ల నేలలోని పోషకాలు తగ్గిపోతున్నాయి. అదే సమయంలో చీడపీడలు పెరిగి, వాటిని నియంత్రించడానికి రైతు మరింత ఖర్చు చేయాల్సి వస్తోంది. ఫలితంగా సాగు ఖర్చులు పెరిగి, రైతు ఆదాయం తగ్గిపోతోంది.

### నేల సారం క్షీణత ప్రధాన సమస్య

వరి తర్వాత వరి, పత్తి తర్వాత పత్తి వంటి ఏకపంట సాగు వల్ల భూమి తన సహజ సమతుల్యతను కోల్పోతోంది. పోషకాల లోపం ఏర్పడి, దిగుబడి నాణ్యత పడిపోతోంది. పురుగులు, వ్యాధులు భూమిలో స్థిరపడిపోవడం వల్ల మందుల వినియోగం పెరుగుతోంది.

### పంట మార్పిడి సరైన పరిష్కారం

ఈ సమస్యలకు సరైన మార్గం పంట మార్పిడి. ఒకే పొలంలో క్రమపద్ధతిలో పంటలను మార్చి సాగు చేయడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ధాన్యాల తర్వాత పప్పుధాన్యాలు సాగు చేస్తే నేలలో నత్రజని సహజంగా పెరుగుతుంది. పంట మార్పుతో పురుగుల జీవచక్రం దెబ్బతిని, తెగుళ్లు తగ్గుతాయి. కలుపు నియంత్రణ సులభమవుతుంది. రసాయనాల వినియోగం తగ్గి, ఖర్చులు తగ్గుతాయి.

### రైతుల్లో అవగాహన అవసరం

చాలా మంది రైతులు పక్కవారు వేసిన పంటనే వేయడం లేదా గత సంవత్సరం ధర ఎక్కువగా ఉందని అదే పంటను మళ్లీ వేస్తున్నారు. ఇది తాత్కాలిక లాభం ఇవ్వొచ్చుగానీ, దీర్ఘకాలంలో నష్టాలను మిగులుస్తుంది. నేల స్వభావం, నీటి లభ్యతను పరిగణలోకి తీసుకుని పంటలను ఎంచుకోవడం అవసరం.

### పాటించాల్సిన పంటల క్రమం

వరి తర్వాత పప్పుధాన్యాలు లేదా నూనెగింజలు వేయాలి. వేరుశనగ తర్వాత మళ్లీ అదే పంట వేయకూడదు. వేరుశనగ తర్వాత జొన్న, మొక్కజొన్న వంటి పంటలు అనుకూలం. ప్రతి కొన్ని సంవత్సరాలకు పప్పుధాన్యాలు తప్పనిసరిగా చేర్చాలి.

### ప్రభుత్వం నుంచి మద్దతు కీలకం

పంట మార్పిడిని రైతులు విస్తృతంగా ఆచరించాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. పప్పుధాన్యాలు, నూనెగింజలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. క్షేత్రస్థాయిలో సాంకేతిక మార్గదర్శకత అందించాలి. ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. వైవిధ్యంతోనే స్థిరమైన ఆదాయం ఒకే పంటపై ఆధారపడటం ప్రమాదకరం. బహుళ పంటల విధానం ద్వారా రైతు ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఒక పంట నష్టపోయినా, మరో పంట ఆదుకుంటుంది. వ్యవసాయం కేవలం దిగుబడులకే పరిమితం కాదు. భూమి ఆరోగ్యం కాపాడితేనే రైతుకు భవిష్యత్తు . పంట మార్పిడిని అలవాటుగా చేసుకోవడం ద్వారా నేల సారం క్రమంగా పెరుగుతుందిడరైతు ఆదాయం కూడా వృద్ధి చెందుతుంది. పంట మార్పిడేడ సాగుకు దిక్సూచి, రైతుకు భరోసా. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# జీళ్ళచెరువు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా జీళ్ళచెరువు మరియు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఒక కీలక అడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ బతగాని వెంకటరమణ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపల్లి సురేష్, గుడి చైర్మన్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీసుద్దీన్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంకెన వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్క ఉపేందర్, సైదా నాయక్ మరియు సర్పంచులు మల్లెల స్వాతి--ఉపేందర్ వెంకటేష్ నాయక్, బాణోత్ నాగేశ్వరరావు,బొంగానాయక్, బదావత్ నరేష్, బాణోతు రవి, జర్పుల శ్రీను నాయక్, నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి,జొన్నలగడ్డ రవి కుమార్, జూకురి గోపాలరావు, , మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, బాణోతు రవి, కూసుమంచి మండల మార్కెట్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల క్రైమ్ మిర్రర్: ఇటీవల చిట్యాల పట్టణ కేంద్రశీ 9 వార్డ్ కి చెందిన మునుగోటి వెంకన్న మరణించిన సందర్భంగా వారి తోటి చిట్యాల జడ్పిటిసి పాఠశాల లో చదువుకున్న 2006-2007 లో 10 వ తరగతి చదువు కున్న మిత్రులు అందరు కలిసి 1,23,000 (అక్షరల ఒక లక్ష ఇరువై మూడు వేల రూపాయలు వసూలు చేసి డబ్బులు ను చిట్యాల పోస్ట్ ఆఫీస్ లో వెంకన్న కూతురు రేణుకు పేరు మీద ప్రధాన మంత్రి సుకన్య యోజన పథకం కింద డిపాజిట్ చేసిన పేపర్ ని వాళ్ల కుటుంబం సభ్యులకు అందచేయడం జరిగింది. రాబోయే కాలంలో వారి కుటుంబ సభ్యులకు మేము వీలు ఉన్నంత సహాయం చేస్తాము అని కుటుంబ సభ్యులకు క హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గుండాల నరేష్ గౌడ్ ,దమ్మల నరేందర్ రెడ్డి ,చిన్నపాక నాగరాజు, జిట్టా శేఖర్ కూరాకుల యాదగిరి పాల్గొన్నారు.

# బడుగు సైదులు ను పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చౌటుప్పల్, ఏప్రిల్ 6, క్రైమ్ మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులాల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు తండ్రి బడుగు యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం చౌటుప్పల్ లోని వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ బడుగు యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉదుత రామలింగం, టంగుటూరి రాములు, కొందూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, దాసరి మనోహర్, కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...



చందానగర్ క్రైమ్ మిర్రర్ : వేసవి తాపంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. సోమవారం చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శాంతి భూషణ్ రెడ్డి,మారం వెంకట్, శంకర్ ముదిరాజ్, మారం ప్రసాద్, శ్రీనులతో పాటు పీజేఆర్ స్టేడియం వాకర్స్ తదిరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ

**బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ.**

**అనంతగిరి ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్):** అనంతగిరి: సింగారం గ్రామంలోని బూత్ నెంబర్ 162లో బిజెపి పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషిచేయాలనిపిలుపునిచ్చారు.దేశ అభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలం పెంచడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాలని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపబడింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.



కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విలువలు చిట్టిబాబు, కోదాడ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేవర్శెట్టి సత్యనారాయణ ,భూక్య అఖిల్ ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో కల్పించాలి

- రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి
- సిర్పంగి స్వామి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఉపాధి పనులను అన్ని గ్రామాల్లో ప్రారంభించాలని ఉపాధి పనుల వద్ద రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారంమండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహించడం లేదని నిర్వహించిన కొన్ని గ్రామాల్లో కొన్ని గ్రూపుల్లో ఉన్న సభ్యులకు మాత్రమే పనులు కల్పిస్తున్నారని అన్ని గ్రామాల్లో వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ఉదయం మరియు మధ్యాహ్నం పూట 4 గంటల తేడాతో రెండుసార్లు వ్యక్తిగత ఫోటో తీసే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానంతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఒకే ఫోన్లో యాప్ రావడంతో గంటల తరబడి సమయం పడుతుందని కొంతమంది మహిళ కూలీలు తమ ముఖంపై బొట్టు లేదా గంధం లాంటివి రాసుకుని వెళ్లిన మహిళలు తమ ఫోటోలు అప్లోడ్ చేసే సమయంలో యాప్ తీసుకోకపోవడంతో ఒక గ్రూప్లో ఉన్న



సభ్యురాలు ఒక్కరిది రాకపోయినా మిగతా వారంతా ఇబ్బందులు పడుతున్న సందర్భం ఉందని వెంటనే రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి యధావిధిగా కొనసాగించేందుకు జి బి వి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, కూలీల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 వ తేదీన ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు భీమనబోయిన జంగయ్య, మండల కమిటీ సభ్యులు మద్దెల శంకరయ్య, కాసుల అనంత లక్ష్మీ, తాడూరి పోశమ్మ, చిలుకల లలిత పైళ్ల నరసింహ కాసుల లింగస్వామి, భీమనబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సేవా కార్యక్రమాలు ఆపే ప్రసక్తేలేదు

**హోప్ చైర్మన్ కొండ విజయ్కుమార్...**

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** తన పై పని గట్టుకుని ఎన్ని కుట్రలు చేసినా తన ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగునే ఉంటాయని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆనంతరం వైహన దారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన సేవా కార్యక్రమాలను ప్రజల్లో తనకున్న ఖ్యాతిని చూసి జీర్ణించుకోని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని. వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లోని తనకు మరింతగా ఆదరణ పెరుగుతుంది. తమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపడతామని ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ తెలిపారు. వేసవి తాపంలో బాటసారు దాహార్తిని తీర్చేందుకు చలివె ంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్. మల్లేష్, మారం ప్రసాద్. షర్ఫుద్దీన్లతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.







# ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ శ్రీయ**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రస్తుత డిజిటల్ యుగంలో వేగవంతమైన మానవ జీవితంలో ఆరోగ్యమే మహాభాగ్యమని మంచుకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ శ్రీయ అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల జువాలజి-భాగ్యహెల్త్ క్లబ్ -ఐ.క్యు.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆమె ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు ఆహారంలో అనేక రసాయనాలు వాడుతున్న సందర్భంగా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వెల్లడించారు.మనిషి అవసరాన్నిబట్టి ఆహారం నీరు తీసుకోవాలని సూచించారు.మరో వక్తగా పాల్గొన్న ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి న్యూరో సైక్రియా ట్రిస్ట్ డా.మొహమ్మద్ సోహెయిల్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక జీవితంలో రకాల మానసిక రుగ్మతలను మానవాళి ఎదుర్కొంటున్నదని, దీనిని క్రమబద్ధజీవన విధానంతో అధిగమించవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి డా.శ్రీనివాస్ ,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద, భాగ్య హెల్త్ క్లబ్ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎంపీపీ గోపాల్ ఆర్థిక సహాయం..

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండె బోయిన గూడెం గ్రామంలో ఇటీవల ఓ నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి పెద్ద గోపయ్య అనారోగ్య కారణంగా మృతి చెందాడు.విషయాన్ని తెలుసుకున్న పాలకిడు మండలం మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముండ్ల నగేష్ తో కలిసి మంగళవారం మృతుని భార్యకు ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో బాధ్యత కుటుంబానికి అండేలా చూస్తామని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అందిస్తుందని ప్రతినిరుపేద కుటుంబం ఆ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారం ఉంటుందని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను.జానపాటి చెంచయ్య, దాసరి సైదయ్య,ఉపాధ్యక్షులు దాసరి బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శి భూతరాజు వెంకటేష్,యూత్ అధ్యక్షులు, వెంకటేష్, వార్డ్ నెంబర్ అశోక్, కోశాధికారి అంజి, మంత్రిపెల్లి సైదులు,ముండ్ల దావీదు, మరియన్న సోషల్ మీడియా ఇన్చార్జ్ నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

